క్లుప్తంగా

సామూహిక అక్షరాభ్యాసం



పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

రేగిడి: మండలంలోని మజ్జిరాముడుపేట గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు కిన్నెర కాంత అన్నారావు, అంగన్‌వాడీ కార్యకర్త పద్మావతి ఆధ్వర్యంలో దాదాపు పది మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. విద్యను బాగా నేర్చుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నారులను దీవించారు.

18న యోగాసన పోటీలు

రాజాం: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక వికాస తరంగిణి కార్యాలయంలో ఈ నెల 18వ తేదీన యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి సమన్వయకర్త అమనాన నీలకంఠంనాయుడు, యువ వికాస్ సమన్వయకర్త కొరికాన శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ఆసక్తి ఉన్న వారు ఫోన్ నంబర్లు 9491816106, 8500889795, 8897362962, 9441058519 సంప్రదించాలని కోరారు. అనంతరం పోటీల నియమనిబంధనలు తెలిపే కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జి.అప్పలనాయుడు, ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సంతకవిటి: ఎంపీడీఓగా జి.వి.రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మెంటాడ: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ త్రివిక్రమ్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతిఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయాలని తెలిపారు. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు దీర్ఘకాలిక రోగాలు కూడా అదుపులో ఉంటాయన్నారు. విద్యార్థి దశ నుంచే యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు.


నిత్యవసర సరుకుల పంపిణీ



నిత్యవసర సరుకులు అందజేస్తున్న సీఐ రవికుమార్ తదితరులు

రాజాం సిటీ: స్థానిక తారక్ డ్యాన్స్ హబ్ వద్ద దివ్యాంగులకు నిత్యవసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్న 10 మందికి అమెరికాకు చెందిన రూరల్ హోప్ ఫౌండేషన్ సమకూర్చిన వీటిని రాజాం టౌన్ సీఐ కె.రవికుమార్, తృప్తి రిసార్ట్ చైర్మన్ పీవీజీకే రాజు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో తారక్, బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


పేర్లు నమోదు చేసుకోండి



విత్తనాలు కావాలనుకునే రైతుల పేర్లు నమోదు చేస్తున్న సిబ్బంది

రేగిడి: విత్తనాలు కావాల్సిన రైతులంతా గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి, పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.మురళీకృష్ణ సూచించారు. మండలంలోని కందిశ, తాటిపాడు, లక్ష్మణవలస గ్రామ రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలకు సంబంధించి, రైతుల పేర్లు నమోదు చేసే ప్రక్రియ గురువారం చేపట్టారు. పేర్లు నమోదు చేసుకున్న వారికే విత్తనాలు అందించేందుకు అధిక ప్రాధాన్యమిస్తామని ఏఓ తెలిపారు.

రూ.2.32 కోట్లతో రోడ్డు నిర్మాణం



రోడ్డు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వంగర: మండలంలోని కొప్పర నుంచి బంగారువలస జంక్షన్ వరకు రూ.2.32 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం ఏఈ ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు కిమిడి సన్యాసినాయుడు కలిసి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. 3.4 కిలోమీటర్ల మేర ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఏఈ తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే కంబాల జోగులు



రాజాం: విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. రాజాం మండలంలోని పొగిరి గ్రామ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన లెంక జగదీష్ 588 మార్కులు, రాజాం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన రేగిడి అక్షిత 584 మార్కులు, సంతకవిటి మండలంలోని వాసుదేవపట్నం కేజీబీవీకి చెందిన పైడి శ్వేత 582 మార్కులు సాధించగా, వీరికి వరుసగా రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బైపీసీలో ప్రథమ స్థానంలో నిలిచిన సంతకవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముదిలి మీనాక్షి(948)ని, సీఈసీలో ఇదే కళాశాలకు చెందిన పైల లక్ష్మీగణపతి(897)ని, హెచ్ఈసీలో ఇదే కళాశాలకు చెందిన ఉప్పాడ కృష్ణవేణి(892)ని, ఎంపీసీలో వంగర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కరణం నాగమణి(971)ని ఘనంగా సత్కరించారు. వీరందరికీ ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున బహుమతిగా అందజేశారు. ఆ తర్వాత ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను, విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారని, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీ విద్య తదితర పథకాలు కూడా అమలు చేసి, ప్రతీ పేద విద్యార్థికి విద్యను దగ్గర చేశారన్నారు. నాణ్యమైన విద్యతో పాటు అన్ని సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉండడంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, రూరల్ కన్వీనర్ ఎల్.రాజగోపాలనాయుడు, రేగిడి వైస్ ఎంపీపీ వి.జగన్‌మోహనరావు, ఎంఈఓలు పి. నాగయ్య, ఎంవీ ప్రసాదరావు, వై.దుర్గారావు, బి.శాంతికుమారి పాల్గొన్నారు.

బొబ్బిలి: స్థానిక గురుకుల పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు, ఆర్‌డీఓ పి.శేషశైలజ కలిసి పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. సత్కారం అందుకున్న పదో తరగతి విద్యార్థుల్లో బొబ్బిలి బాలురు గురుకుల పాఠశాలకు చెందిన లెంక షణ్ముఖరావు(586), కారాడ మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన బడే సోమశేఖర్(584), గొల్లపల్లి వేణుగోపాల మున్సిపల్ స్కూల్‌కు చెందిన కోసూరు రామానుజాచార్య(583) ఉండగా, ఇంటర్మీడియట్ విద్యార్థుల్లో బాడంగి కేజీబీవీకి చెందిన కె.వెంకటలక్ష్మి(897), పెరుమాళి జూనియర్ కాలేజీకి చెందిన ఎల్.కిశోర్ కుమార్(934), బాడంగి జూనియర్ కాలేజీకి చెందిన మీసాల పావని(792), పెరుమాళి జూనియర్ కాలేజీకి చెందిన బి.తులసి(849) ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పుడు వైఎస్సార్ సీపీ హయాంలోని ప్రభుత్వ పాఠశాలలకు చాలా తేడాలున్నాయన్నారు. మనబడి నాడు–నేడు పథకం పేరిట పాఠశాలల రూపురేఖలు మార్చి, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తయారు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. దీంతో పాటు అనేక సంస్కరణలు చేపట్టి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఉత్తమ విద్యార్థులను ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బహుమతులతో సత్కరించి, ప్రోత్సహించడం మిగతా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, జెడ్పీటీసీ ఎస్.శాంతికుమారి, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.వేణుగోపాలనాయుడు, ఎంపీపీ ఎస్.ఉమాలక్ష్మి, ఎంఈఓలు లక్ష్మణరావు, త్రినాథరావు, కృష్ణమూర్తి, తిరుమల ప్రసాద్ పాల్గొన్నారు.



బొబ్బిలి: సత్కారం అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే శంబంగి, తదితరులు

అన్నదాతకు అండగా ప్రభుత్వం



రైతులకు విత్తనాలు అందజేస్తున్న పార్టీ రాజాం రూరల్ కన్వీనర్ రాజగోపాలనాయుడు

రాజాం: మండలంలోని గడిముడిదాం గ్రామ రైతు భరోసా కేంద్రంలో పార్టీ రాజాం రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు చేతులమీదుగా రైతులకు గురువారం విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్నదాతకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయాన్ని, రైతులను పక్కన పెట్టిందని, రైతు రుణమాఫీ, వడ్డీ మాఫీ చేస్తానని చెప్పి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విత్తనాల దగ్గర నుంచి పంట విక్రయం వరకు రైతుకు మేలు చేస్తోందన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటుతో రైతులకు మంచి జరుగుతోందన్నారు. రైతుల పంటకు ఈ– క్రాప్ కూడా నమోదు చేసి, పంటల భీమా కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆర్‌బీకేల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి సకాలంలో విత్తనాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్.రమాదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై ఆరా



మాట్లాడుతున్న స్టేట్ ఫైనాన్సియల్ నోడల్ ఆఫీసర్ ప్రియాంక లాషిని

రేగిడి: ఎంపీడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో స్టేట్ ఫైనాన్షియల్ నోడల్ అధికారి ప్రియాంక లాషిని గురువారం సమావేశమై, ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. గడువులోగా నాణ్యతా ప్రమాణాల మేర అభివృద్ధి పనుల పూర్తికి కృషి చేయాలని, అలాగే అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు, మనబడి–నాడు నేడు పథకం ద్వారా జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్సియల్ అధికారి కె.ఇందుధరరావు, ఎంపీడీఓ బి.శంకరరావు, ఎంఈఓ ఎంవీ ప్రసాదరావు, హౌసింగ్ ఏఈ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



మహిళకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు

సంతకవిటి: అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మోదుగులపేటలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటికి వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. ఆయనతో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 98 శాతానికి పైగా హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎంతో మంది పథకాల డబ్బులతో తమ అవసరాలు తీర్చుకుంటున్నారని, మరికొంత మంది స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పథకాలతో రాష్ట్రం మరో సోమాలియా, శ్రీలంక అయిపోతుందని కామెంట్ చేసిన చంద్రబాబే మళ్లీ ఉచిత పథకాల పేరిట మేనిఫెస్టో విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు అండ్ కో..ను ప్రజలు మరోసారి నమ్మి, మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్.జగన్‌మోహన్‌రావు, సర్పంచ్ ఆర్.స్వామినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు కె.సన్యాసినాయుడు, ఎంపీడీఓ జి.వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ బీమా' నమోదుకు ఆఖరు నేడు



సూచనలిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ

రామభద్రపురం: ఈ నెల 16వ తేదీతో వైఎస్సార్ బీమా నమోదుకు విధించిన గడువు ముగుస్తోందని, ఈ నేపథ్యంలో అర్హులైన వారంతా బీమా నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ రమామణి గురువారం ఓ ప్రకటనలో కోరారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలన్న సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, రైస్‌కార్డు కలిగి, గ్రామీణ ప్రాంతాల్లోని నెల ఆదాయం రూ.10 వేలు, పట్టణ ప్రాంతాల్లో అయితే నెల ఆదాయం రూ.12 వేలు, మూడెకరాల మాగాణి భూమి లేదా పది ఎకరాల కన్నా తక్కువ మెట్టభూమి ఉన్నవారంతా అర్హులేనన్నారు. 18 నుంచి 70 ఏళ్ల లోపు వయసు కలిగిన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు వారు సహజ మరణం పొందితే నామినీకి రూ.లక్ష బీమా, ప్రమాదవశాత్తు మరణించినా.. పూర్తి అంగవైకల్యం పొందినా రూ.5 లక్షల బీమా లభిస్తుందన్నారు. 51 నుంచి 70 ఏళ్ల వయసు వారు ప్రమాదంలో మరణించినా లేక పూర్తి అంగవైకల్యం పొందినా రూ.5 లక్షల బీమా నామినీలకు అందజేయడం జరుగుతుందన్నారు.

'వైఎస్సార్ బీమా' నమోదుపై సమీక్ష

తెర్లాం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ బీమా పథకంలో లబ్ధిదారుల నమోదుపై ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ గురువారం సమీక్ష నిర్వహించారు. ఇదివరకే పథకం కింద చేరిన వారి రెన్యువల్స్ చేయడంతో పాటు కొత్తగా అర్హులైన వారిని లబ్ధిదారులుగా చేర్చాలని ఎంపీడీఓ సూచించారు. అనంతరం ఒక్కో సచివాలయం పరిధిలో ఎన్ని రెన్యువల్స్ చేపట్టారు.. కొత్తగా ఎంతమందిని చేర్చారన్న విషయాలను వెల్ఫేర్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు.

విగ్రహావిష్కరణ



సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

బొబ్బిలి: మండలంలోని కలువరాయి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. భారత మాజీ రాష్ట్రపతి, మొట్టమొదటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి జీవితం ఆదర్శనీయమని వక్త కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని, మహనీయులు చూపిన సన్మార్గంలో ప్రతిఒక్కరూ నడిచి, మెరుగైన సమాజానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.నటరాజ్, ఎంపీటీసీ సభ్యులు పి.సింహాచలం, ప్రధానోపాధ్యాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను వేగవంతం చేయాలి

వంగర: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మనబడి నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండలంలోని అరసాడ గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను ఆయన పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య

తెర్లాం: అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్‌లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందించాలని తెర్లాం వైఎస్సార్ క్లినిక్ ఎం.ఎల్.హెచ్.పి వై.శ్రీదేవి, తెర్లాం–5 అంగన్‌వాడీ కార్యకర్త వై.శ్రీదేవి సూచించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం–5లో జన భాగీదార్ కార్యక్రమం గురువారం నిర్వహించి, ముగ్గులు వేసే కార్యక్రమం చేపట్టారు. పిల్లలతో చుక్కల ముగ్గులను కలుపుతూ అక్షరాలు, అంకెలు నేర్పించారు. అనంతరం ప్రీస్కూల్ విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ చేపట్టారు.

బొబ్బిలి: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో జన భాగీదార్ కార్యక్రమం నిర్వహించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని తెలిపారు.

సచివాలయం సందర్శన



తెంటువలస సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఆంజనేయులు

బాడంగి: మండలంలోని తెంటువలస గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ ఆంజనేయులు గురువారం సందర్శించారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఆయన సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, ఉద్యోగుల విధులు–బాధ్యతలు, రికార్డుల నిర్వహణ, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరుపై సమీక్షించారు. అర్ధాంతరంగా నిలిచిన సచివాలయ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆ తర్వాత బాడంగిలో ఎస్‌డబ్ల్యూపీసీ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని ఎంపీడీఓ పరిశీలించారు.

మట్టి నమూనాల సేకరణ

బొబ్బిలి: మండలంలోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న మట్టి నమూనాల సేకరణను వ్యవసాయ శాఖ ఏడీ శ్యామసుందరరావు గురువారం పరిశీలించారు. బొబ్బిలి డివిజన్ పరిధిలోని తెర్లాంలో 452, బొబ్బిలిలో 468, బాడంగిలో 411, రామభద్రపురంలో 376 మట్టి నమూనాల చొప్పున సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ మట్టి నమూనాలను పరీక్షించడం ద్వారా ఏ పంటకు ఏ నేల అనుకూలమన్న విషయం తెలుస్తుందని, దానికి తగ్గట్టుగా రైతులు పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

కౌలురైతు గుర్తింపు కార్డులు అందజేత

రాజాం సిటీ: వ్యవసాయంలో మెలకువలు పాటించాలని వ్యవసాయాధికారిణి ఎం.రేణుకాసాయి రైతులకు సూచించారు. మండలంలోని నందబలగ గ్రామంలో కౌలురైతులకు గుర్తింపుకార్డులు, నవధాన్యాల కిట్లు గురువారం అందజేశారు. మట్టి నమూనాలు సేకరించి, పరీక్షించాలని తద్వారా ఏ రకమైన నేలలో ఏ పంట వేస్తే బాగా పండుతుందన్న విషయం తెలుస్తుందన్నారు. అనంతరం రైతు భరోసా పథకం, ఈకేవైసీ, పీఎం కిసాన్, సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల పంపిణీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

బాడంగి: తమకు వేతనాలు పెంచాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలోని సిబ్బందికి గురువారం వినతిపత్రం అందజేశారు. అఖిల భారత కోర్కెల దినోత్సవంలో భాగంగా జీతాల పెంపు విషయమై సీఐటీయూ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాట్యుటీ కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు, సర్వీసులో ఉండగా చనిపోయిన కార్యకర్తల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 300 జనాభా దాటిన మినీ అంగన్‌వాడీలను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక'



పాడివానివలసలో విద్యార్థులకు జేవీకే కిట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు



రాజాం: అంతకాపల్లి పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లు అందజేస్తున్న సర్పంచ్ చిన్నంనాయుడు



రేగిడి: పనసలవలస పాఠశాలలో జేవీకే కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గోవిందనాయుడు

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక(జేవీకే) కిట్ల పంపిణీ గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారుల చేతులమీదుగా వాటిని విద్యార్థులకు అందజేశారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యనందించడంతో అన్ని మౌలిక సదుపాయాలు, పౌష్టికాహారం అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వక్తలు తెలిపారు. ఏటా జేవీకే పథకం ద్వారా రూ.2,500 విలువైన కిట్(ఓ స్కూల్ బ్యాగు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, 3 జతల యూనిఫాం, బూట్లు, రెండు జతల సాక్సులు)ను విద్యార్థులకు అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

–సాక్షి నెట్‌వర్క్

దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి



వాహనదారులతో దిశ యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న పోలీసులు

తెర్లాం: మహిళలు, యువతులు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దిశ చట్టానికి సంబంధించిన యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని తెర్లాం ఎస్ఐ ఆర్.రమేష్ సూచించారు. ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు దిశ యాప్ డౌన్‌లోడ్‌పై రెండు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బుధ, గురువారాల్లో ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారితో యాప్ డౌన్‌లోడ్ చేయించామన్నారు. ఎటువంటి ప్రమాదకర పరిస్థితిలో ఉన్నా దిశ యాప్ ద్వారా ఫోన్ చేస్తే చాలు వెంటనే పోలీసులు వచ్చి, ఆదుకుంటారని తెలిపారు. పురుషులు కూడా ఈ యాప్‌ను ఆశ్రయించి, రక్షణ పొందవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజారావు

రామభద్రపురం: ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందని తహసీల్దార్ రాజారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం–2లో గ్రామసభ నిర్వహించి, రైతులతో సమావేశమైన ఆయన సర్వే పూర్తయిన ప్రాంతాల్లో ఇంకా ఏవైనా భూ సమస్యలుంటే పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాగులో ఉన్న రైతుల పేరిట కాకుండా వేరే వారి పేరిట భూమి ఉంటే ఆ భూమికి సంబంధించిన ఆధారాలు తీసుకువచ్చిన వారి పేరిట భూ హక్కు పత్రాలు ఇస్తామన్నారు. నోషనల్ ఖాతాలో భూములకు సాగులో ఉన్న రైతులు సరైన ఆధారాలు తీసుకురావాలన్నారు. సాదాబైనామాలు, మారకపత్రాలు, పురోజీలు ఉన్న రైతులకు భూమి పరిశీలించి, చుట్టు పక్కల ఉన్న రైతుల వాంగ్మూలం తీసుకుని, భూ హక్కు పత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వే డీటీ ఉమామహేశ్వరి, వీఆర్‌ఓలు అప్పలనాయుడు, అనిల్ పాల్గొన్నారు.

